www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 6 ఆగస్టు 2023



ఎన్‌సిసితో విద్యార్థులకు ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి-ఆలమూరు

విద్యార్థులకు ఎన్‌సిసి ఏ సర్టిఫికెట్ ఉన్నత విద్యా అవకాశాలకు, ఉద్యోగాలకు దోహదపడుతుందని పాఠశాల హెచ్‌ఎం బి.అప్పాజీ అన్నారు. కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరవ ఆంధ్ర నావెల్ యూనిట్ కాకినాడ ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ హరి ప్రీత్‌సింగ్ ఆధ్వర్యంలో హెచ్‌ఎం సమక్షంలో బాల బాలికలకు రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ఆఫీసర్స్ ఎస్.పురుషోత్తం గోపాలకుమార్, రామ్‌జైవీర్, పాఠశాల ఎన్‌సిసి ఎఎన్‌ఒ పి.వెంకట్రావు పర్యవేక్షకులుగా వ్యవహరించారు. అలాగే ఫిట్నెస్ కలిగిన 35 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. కమాండింగ్ ఆఫీసర్స్ మాట్లాడుతూ గతంలో ఎన్‌సిసి బాలురకు మాత్రమే నిర్వహించేవారమని, ప్రభుత్వ ఆదేశాల మేరకు గత రెండు ఏళ్ల నుండి బాలికలకు కూడా ఎన్‌సిసి ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.సత్యనారాయణ, వి.శ్రీదేవి పాల్గొన్నారు.

అందని సాగునీరు

- ఎండిపోతున్న వరి చేలు
- ఇబ్బందులుపడుతున్న రైతులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

వరిచేలకు సాగునీటి సమస్య మొదలయ్యింది. దమ్ములు చేసేందుకు నీళ్ల సరిపోక రైతులు తొలకరి ఆలస్యంగా సేద్యం చేశారు. కొంతమేర వర్షాలు కురవడంతో ఎట్టకేలకు నాట్లు వేశారు. తీరా నాట్లు వేసిన సరికి కాలువల్లో సాగునీరు సరిగా లేకపోవడంతో తొలకరి వరి చేలు ఎండిపోతున్నాయి. కె.గంగవరం మండలంలోని కోటిపల్లి, దంగేరు, వాసాల రేవు, పేకేరు, నల్లచెరువుపుంత, శివల, కుడుపూరు, బాలాంతరం, కాజులూరు మండలంలోని దుగ్గుదూరు, ఉప్పుమిల్లి, తతితర గ్రామాల్లోని వందల ఎకరాలకు సాగునీరు అందక రైతులు లబో దిబో మంటున్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితి అధికంగా ఉండటం తో వంటకాలువలో నీరు మేరక పొలాలకు అందడం లేదు. దీంతో రైతులకు ఇక్కట్లు తప్పడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


సాగునీరు లేక ఎండిపోతున్న వరి చేలు

ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాం

దీనిపై ఇరిగేషన్ ఎఇ సుజాతను వివరణ కోరగా వారం రోజులుగా పంట కాలువలో వస్తున్న నీరు తక్కువగా ఉండటం వల్ల వెంకటయ్య పాలెం దిగువన ఉన్న అన్ని గ్రామాలలో సాగునీరు సరిపోవటం లేదన్నారు. దీనిపై ఇరిగేషన్ ఉన్నతాధికారులకు సమాచారం అందించమని కాలువల్లో నీటి శాతం మరింత పెంచాల్సిన అవసరం ఉందని ఆమె వివరించారు. ప్రతి ఏటా వర్షాల సక్రమంగా కురిస్తే కాలువలో నీరు పంట చెలలో నీరు సరిపోయే దని ప్రస్తుత వర్షాలు కురవక రైతులంతా మొత్తం నీరు కాలువల పైన ఆధారపడ్డారని దీనితో నీళ్ల సరిపోవడం లేదన్నారు. ధవళేశ్వరం నుంచి వచ్చే కాలువలలో నీటిలభ్యత మరింత పెంచాలని తద్వారా ఆలమూరు కెనాల్ నుంచి వచ్చే నీరు ప్రాంతాలకు సరిపోతుందన్నారు. ఈ విషయం అధికారులకు తెలియజేశామన్నారు. వారం రోజుల్లో సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉందని ఆమె తెలియజేశారు. ఏది ఏమైనా చివర ప్రాంతాలకు సాగునీరు సక్రమంగా అందించి రైతులను ఆదుకోవాలని తొలకరి నాట్లు వేసిన రైతులు కోరుతున్నారు.

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కరించాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి డిమాండ్

ప్రజాశక్తి-మండపేట

ఆశా వర్కర్ల సమస్యలు తక్షణం పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆమె కలిసారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నాయకులతో జాయింట్ మీటింగు ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించాలన్నారు. పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వేతనాలు ఒక్కసారి ఆశ బ్యాంక్ ఖాతాలో జమ చేయాలి, అర్బన్ హెల్త్ సెంటర్లో ప్రతి ఆశకు 2500 జనాభా మాత్రమే అప్పగించాలి, వారికి సంబంధం లేని పనులు చేయించరాదు, ఆన్లైన్ పనుల భారాన్ని తగ్గించాలి, అధికారుల బెదిరింపులు, వేధింపులు ఆపాలి, నాణ్యమైన సెల్ ఫోన్స్, జిసిమ్స్ తో పాటు శిక్షణ, ప్రభుత్వ మెడికల్ సెలవులు అమలు చేయాలి. రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి తదితర డిమాండ్లను వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిఎంహెచ్ఒ దుర్గారావు దొర తన పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎస్తేర్ రాణి,ఉమా, సీత, రమాదేవి, సరస్వతి, దుర్గ పాల్గొన్నారు.


వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మాట్లాడుతున్న కృష్ణవేణి

7న 'చలో కలెక్టరేట్' ను విజయవంతం చేయాలి

మండపేట మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య, ఇంజినీరింగ్ విభాగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 7న జరగబోయే ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని కార్మికులంతా వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి పిలుపునిచ్చారు. సిఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా వారిని తక్షణం పర్మినెంట్ చెయ్యాలని తదితర డిమాండ్స్ కోసం సంఘటితంగా పోరాడాలన్నారు.

ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద సర్పంచుల నిరసన

ప్రజాశక్తి-అంబాజీపేట

ఎపిపంచాయతీ రాజ్ ఛాంబర్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలు నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు అధ్యక్షతన ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద పంచాయతీలకు రావలసిన నిధులు జమ చేయాలంటూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. గత ఐదు రోజులుగా కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర ప్రభుత్వంపై ఫిర్యాదు చేయడంతో పాటు వివిధ రూపాలలో నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు వైవిబి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ నిధులు దారి మళ్లించి గ్రామీణ ప్రాంతాలకు సిఎం జగన్ తీవ్ర అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. 16 డిమాండ్లు సాధించే వరకు గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాడుతామన్నారు. రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు,బి.రాజారావు, జల్లి బాలరాజు, సిహెచ్.ఎలీన, కాకర శ్రీనివాస్, బొబ్బా ప్రభాత్ కుమార్, కోనసీమ సర్పంచ్ లు పాల్గొన్నారు.


నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న శాంతకుమారి

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-అమలాపురం

జగనన్న పాల వెల్లువ, గృహ నిర్మా ణాలు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు నిర్మాణాలు తదితర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా ఆయా విభాగాల అధికారులను దే శించారు. శనివారం అమరావతి నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణాలు, నివేశన స్థలాలు కేటాయింపు, వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష రీసర్వే, జాతీయ రహదారులకు, 4జి సెల్ టవర్ల ఏర్పాటుకు భూసేకరణ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా ప్రభుత్వ ప్రాధాన్య త భవనాలు నిర్మాణాలు నరేగా ద్వారా వేతన జీవులకు సరాసరి పని దినాలు, సరాసరి వేతనాలు కల్పన, స్వామిత్వ సర్వే, జాతీయ చేనేత దినోత్సవం నిర్వహణ వ్యవసాయ పశుసంవర్ధక శాఖ కార్యక్రమాలు, కౌలు రైతులకు పంట రుణ అర్హత కార్డులు, జారీ క్రెడిట్ లింకేజీ, అమూల్ సంస్థ సహకారం తో నిర్వహించే జగనన్న పాలవెల్లువకు సంబంధించి పశువుల నమోదు తదితర అంశాల పురోగతిపై 26 జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, డిఆర్ఒలతో సమీక్షించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పాల్గొని అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను ఇటీవల చేపట్టిందని ఆయా కార్యక్రమాల అమలులో సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశిత లక్ష్యాలు సాధించాలని ఆదేశిం చారు. వైఎస్సార్ జీవితకాల సాఫల్య పురస్కారాల ఎంపికకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని నిర్దేశిత గడువు లోపల దరఖాస్తులను సమర్పించా ల్సి ఉంటుందన్నారు. నవంబర్ 1న రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా అవార్డులు ప్రదానం చేస్తారన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా సాయి అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్షించారు. కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు సర్వేకు సహకరించాలి

ప్రజాశక్తి-మండపేట

నియోజకవర్గం పరిధిలో ఇంటింటికి నిర్వహించనున్న ఓటరు సర్వేకు సహకరించాలని వివిధ పార్టీ నాయకులను ఓటరు నమోదు అధికార ఎస్.సుధాసాగర్ కోరారు. శనివారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ప్రధానరాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఓటర్లు అడ్రస్ మార్పు, పోలింగ్ బూత్ మార్పు, ఇతర ప్రాంతాలకు వెళ్లేవారి పేర్ల తొలగింపు తదితర విషయాల్లో సహకరించాలన్నారు. మండల తహశీల్దార్లు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దారుల పర్యవేక్షణలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు, రోజువారి నివేదికలతోపాటువారాంతరపు నివేదికలు అందజేయవలసి ఉంటుందన్నారు. సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన కామన ప్రభాకరరావు,ఉంగరాల రాంబాబు, మేడపాటి రవీంద్రా రె తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై దాడి అప్రజాస్వామికం

ప్రజాశక్తి-యంత్రాంగం

పుంగనూరు పర్యటనలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై జరిగిన దాడి అప్రజాస్వామికమని టిడిపి నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు.

మండపేట: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక వైసిపి ప్రభుత్వం కవ్వింపు చర్యలకు పాల్పడటం దారుణమని ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ పుంగనూరు పర్యటనలో చంద్రబాబుపై రాళ్ల దాడి అమానుషమనిచ అన్నారు. సిఎం జగన్ రాష్ట్రంలో పాదయాత్ర చేసినప్పుడు అప్పుడు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం ఎ అడ్డుకోలేదన్నారు. టిడిపీ శ్రేణులపై జరిగిన దాడికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వం ఈ తరహా దాడులను మానుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోకతప్పదనిఅన్నారు. **అంబాజీపేట:** పుంగనూరులో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు పై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు రాళ్ల దాడి చేయడానికి ఖండిస్తూ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గుడాల ఫణి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు అంబాజీపేట సెంటర్లో శనివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పి.గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ గంటి హరీష్ మాధుర్, నియోజవర్గ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు. చంద్రబాబుపై వైసిపి శ్రేణులు దాడులు చేయడం అత్యంత హేయనీయమని పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి సాంస్కృతిక విభాగ అధ్యక్షులు వక్కలంక బుల్లయ్య విమర్శించారు.ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ చంద్రబాబుకు ప్రజలలో పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేక దాడులకు తెగబడటం ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడకు గొడ్డలి పోటని ప్రభుత్వ వైఖరిపై నిరసన వ్యక్తం చేశారు.



అంబాజీపేటలో నిరసన తెలుపుతున్న టిడిపి శ్రేణులు

ఎల్ఐసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు ఎల్.ఐ.సి రోడ్డు కు శనివారం ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు శంకుస్థాపన చేశారు. ఇటీవల జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో భాగంగా రాజోలు బై పాస్ రోడ్డు గుండా ప్రయాణించినప్పుడు రోడ్డు దుస్థితి గురించి మలికిపురం బహిరంగ సభలో ప్రస్తావించారు.ప్రభుత్వం 15 రోజుల్లో రోడ్డు నిర్మించకపోతే తానే స్వయంగా వచ్చి జన సైనికులతో కలిసి శ్రమదానం చేసి రోడ్డు నిర్మిస్తామని హెచ్చరించారు.ఇచ్చిన గడువు ముగిసిన రోడ్డు ప్రభుత్వం రోడ్డు నిర్మాణా పనులు చేపట్టక పోవడంతో ఇటీవల రాజోలు నియోజకవర్గ జనసేన నాయకులు రాజోలు ఎల్ఐసి రోడ్డులో వినూత్న రీతిలో నిరసన తెలిపారు.తాము వారం రోజులు రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులు చేపడతా మని సంబంధిత అధికారులు హామీ ఇచ్చారు. ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి 90 లక్షల ఓఆర్ నిధులు మంజూరు చేసింది. శనివారం ఎమ్మెల్యే రాపాక రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

కార్టూ'నిజం'




మాట్లాడుతున్న ఎజిపి శ్రీనివాస్

రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి-ఆలమూరు

చింతలూరులో అర్హులైన 26 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. దరఖాస్తు చేసిన వెంటనే రేషన్ కార్డులను మంజూరు చేసిన ప్రభుత్వానికి లబ్ధిదారులు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి నేలపూడి రత్నకుమారి, సొసైటీ అధ్యక్షులు మోటుపల్లి వెంకన్న, కారదర్శి చింతా వెంకట రెడ్డి, విఆర్ఒ కె.రాజశేఖర్, ఎంఎల్ హెచ్‌పి వి.సువర్చల, ఎఎన్ఎంలు రాణి, ప్రియదర్శిని, అంగన్‌వాడీలు ధనలక్ష్మి, విజయలక్ష్మి, రామలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన

ప్రజాశక్తి-మండపేట

తాపేశ్వరం శ్రీచైతన్య స్కూల్ లో ఎన్నికలపై అవగాహనా కార్యక్రమం ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ వాసంశెట్టి రాజేశ్వరిశ్రీను మాట్లాడుతూ ఎన్నికలలో ఓటింగ్ ప్రక్రియ చాలా ముఖ్యమైనదని ఓటింగ్ తోనే మనలను పాలించే నాయకులను ఎన్నుకో వడం జరుగుతోందన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించడంలో భాగంగా ప్రతి ఏడాది ఇటువంటి కార్యక్రమాలు తమ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో సర్పంచ్, విద్యార్థులు ఓటుహక్కను వినియోగించుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాము, సి ఇన్చార్జ్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ తదితరులు

బాధితునికి వైద్యం కోసం రూ.5.31 లక్షల సాయం

ప్రజాశక్తి-ఆలమూరు

అనారోగ్య సమస్యతో బాధపడుతున్న బాధితునికి దాతలు రూ.5లక్షల 31వేల విరాళాలు శనివారం అందజేశారు. వివరాలు ఇవి.. చింతలూరుకు చెందిన గన్ని శివదుర్గప్రసాద్ స్థానిక వెంకటేశ్వర ఆయుర్వేద నిలయంలో సూపర్వైజర్‌గా పనిచేస్తున్నాడు. అతనికి భార్య, మూడేళ్ల కుమారుడు ఉన్నారు. రెండు నెలల క్రితం ఉన్నట్టుండి శివదుర్గాప్రసాద్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అతనిని రాజమహేంద్రవరంలో ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అతని వెన్నుపూసకు వ్యాధి సోకి రెండు కాళ్ల పనిచేయడం లేదని, మెరుగైన వైద్యం అందించాలని సుమారు రూ. 10 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు వెల్లడించారు. విషయం తెలియడంతో నియోజకవర్గ కాకతీయ కమ్మ మహాజన సేవా సంఘం గౌరవ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు ద్వారా రూ. 50 వేల సాయం అందించారు. అలాగే సంఘం వాట్సప్ గ్రూపులో భాధితుని పరిస్థితి తెలిపారు. ఇందుకు కమ్మ సంఘం, పెద్దలు, వంటిపల్లి పాపారావు కుమార్తెసాహిత్య, ఆమె ఫ్రెండ్స్ కలసి విరాళాలు సేకరించారు. సమకూరిన రూ.5,31,500 వంటిపల్లి పాపారావు, గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సంఘ నేతలు చుండ్రు అమ్మన్న, బొబ్బ ఏసు, గన్ని నారాయణరావు, గన్ని వెంకట్రావు, చనుమోలు గణేశ్వరరావు, ఈదర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


సాయం అందజేస్తున్న పాపారావు, సర్పంచ్

ఎస్‌వి కళాశాల డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం స్థానిక వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల కు చెందిన విద్యార్థులు కాండ్రేగుల సంతోషి హెచ్‌సిఎల్ టెక్ సాఫ్ట్ వెర్ వార్షిక జీతం రూ. 5.60 లక్షలు, యాళ్ల రమ్య ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీ లో ఉద్యోగాలు సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.నరసింహ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ మనోహర్, వైస్ ఛైర్మన్ కరాటం ప్రవీణ్, ఎమ్‌డి శ్రావణ్ దిలీప్, యాలంగి వరప్రసాద్, అనూరాధ, శ్రీనివాస్, జాన్ పాల్, వెంకటేష్, సూర్యకుమారి తదితరులు అభినందించారు.

400 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గ్రామీణ వైద్యునిగా ఈ ప్రాంతంలో ఉత్తమ వైద్య సేవలు అందించిన గోపవరం కు చెందిన పిఎం.పి వైద్యుడు తోట సత్యనారాయణ జయంతి సందర్భంగా శనివారం కూనవరంలో ఆయన కుమారులు డాక్టర్ సందీప్,సిద్ధార్థ,కుమార్తె డాక్టర్ రాజ్యలక్ష్మి ల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో గ్రామస్తుల నెలకొల్పిన సత్యనారాయణ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శిబిరాన్ని డాక్టర్ గేదెల వరలక్ష్మి ప్రారంభించారు. శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు డాక్టర్ గేదెల రమేష్,రాకేష్,దీప్తి సందీప్,శశికరణ్ లు సుమారు 400 మందికి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు.కార్యక్రమంలో గోపవరం సర్పంచ్ కుంచే బుల్లియ్య, ఎంపిటిసి కొంకి ఏడుకొండలు, సొసైటీ చైర్మన్ ఊటాల రామాంజనేయులు, మాజీ ఎంపిపి పెయ్యల విష్ణుమూర్తి,మాజీ సర్పంచ్ అయితాబత్తుల వెంకట కష్ణారావు, నాయకులు పెయ్యల దుర్గారావు,పినిపే జయరాజు,ఆకుల చిన్ని,కాట్రు కష్ణ,,అయితాబత్తుల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జనసేనకు ఎన్నారై గల్ఫ్ సభ్యులవిరాళం

ప్రజాశక్తి-ఆలమూరు

కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవడంలో ఎంతో కషి చేస్తున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ఎన్నారై గల్ఫ్ విభాగం ఆధ్వర్యంలో రూ. కోటి విరాళం చెక్కును శనివారం అందజేశారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సభ్యుల సారథ్యంలో కువైట్, మస్కట్, ఖతార్, బెహరిన్, సౌదీ అరేబియా దేశాలలో ఉన్న జనసేన పార్టీ అభిమానులు ద్వారా సేకరించిన నిధులను రైతులకు ఉపయోగపడే విధంగా రూ కోటి విరాళం జనసేన గల్ఫ్ యూనిట్ శనివారం జనసేన పార్టీ మంగళగిరి పార్టీ కార్యాలయంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ఈ చెక్కును అందజేసినట్లు గల్ఫ్ యూనిట్ కోఆర్డినేటర్ మండలంలోని చెముడులంకకు చెందిన ఎన్నారై రాయుడు వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు.

సంపూర్ణ పోషణ కిట్ల అందజేత

ప్రజాశక్తి-యంత్రాంగం

వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకంలంలో భాగంగా శనివారం పలుచోట్ల గర్భిణులకు, బాలింతలకు పోషణ కిట్లను ప్రజాప్రతినిధులు అందజేశారు.

ఆలమూరు: ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధించాలని అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, వైసిపి సీనియర్ నేత నామాల శ్రీనివాస్ అన్నారు. చింతలూరు శ్రీనూకాంబిక అమ్మవారి ఆలయ ఆవరణలో సర్పంచ్ మార్గని కరుణ ఏసు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. **మండపేట:** ఏడిదగ్రామంలో టేక్‌హోమ్ రేషన్‌ను లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ బూరుగ ఆశీర్వాదం, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పలివెల సుధాకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. **అమలాపురంరూరల్:** బండారులంకలోని 10 అంగన్‌వాడీ కేంద్రాల్లో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్ల అమలాపురం జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి, ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి, ఎఎంసి ఛైర్మన్ దంగేటి డోలామణి, ఎంపిటిసి సభ్యులు గుత్తుల జానకీ లక్ష్మి, అంకం హిమ భారతి లతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెంట్రల్ డెల్టాబోర్డు ఛైర్మన్ కుడుపూడి బాబు, ఉప సర్పంచ్ కామిశెట్టి శ్రీను, దంగేటి బుల్లబ్బులు, దంగేటి రుద్ర, కాలెపు శ్రీను,సరెళ్ల రామకష్ణ,చింతా ఉమామహేశ్వరరావు,జాన గణేష్ తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపే:** ఇసుకపూడి జక్కంపూడి వారిపాలెం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను శనివారం సర్పంచ్ తరపట్ల మోహన్ సింగ్ బాబురావు మరియు అంబాజీపేట పిహెచ్‌సి సిహెచ్‌ఒ బి. అప్పారావులు బాలింతలకు, గర్భిణులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆర్‌బికె, హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలను వేగవంతానికి చర్యలు

ప్రజాశక్తి -ఆత్రేయపురం

మండలంలోని గ్రామాలలో నిర్మిస్తున్న సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలు వేగవంతానికి ర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ నాతి బుజ్జి సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడుతూ ఆగస్ట్ నెలాఖరుకి నిర్మాణాలకు పూర్తి చేసి ప్రజలకు సేవలు అందించాలన్నారు నాడు - నేడు పేజ్ ఏ లో పాఠశాలలకు అవసరమైన ఫర్నీచర్ కొరకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు ఇండెంట్ రెయిజ్ చేయాలని తెలిపారు. అందరు ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు నాడు-నేడు పాఠశాలల అన్ని కాంపోనెంట్ ఫొటోలు యాప్ నందు అప్ లోడ్ చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. సమావేశములో పరిపాలనాధికారి టివి.సురేంద్ర రెడ్డి, ఎంఇఒ వి. వరప్రసాదరావు తదితరులుపాల్గొన్నారు. **ఆలమూరు:** మండల పరిషత్ కార్యాలయంలో, కార్యదర్శులకు సచివాలయ ఉద్యోగులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు శనివారం ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, ఎఒ రామ స్వరూప్, ఉపాధి ఎపిఒ ప్రసాద్ లతో కలసి ఎంపిడిఒ జాన్ లింకన్ పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నా భూమి నా దేశం" కార్యక్రమంలో భాగంగా ఈనెల 9 నుంచి 15 వరకు స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపు వారికి అభినందన సత్కారాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గుత్తేదారుల వల్ల ఏమైనా సమస్యలు ఉంటే తన దష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ఇంటి పన్నుల వసూలు, చెత్త శుభ్రతల పైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధి ఇసి రామచంద్రరావు, కార్యదర్శులు శ్యామ్ సుందర్, సంజీవరెడ్డి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

మిథున్ రెడ్డి దృష్టికి నియోజకవర్గ సమస్యలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

నియోజకవర్గ రాజకీయాల పైన సమస్యలపైన తాడేపల్లిలోని పార్లమెంట్ సభ్యులు, ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ మిథున్ రెడ్డి వద్ద పంచాయతీ నిర్వహించారు. రామచంద్రపురం మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ కోలమూరి శివాజీ, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు ఇంత సంతోషం, జిల్లా సేవాదళ్ సంయుక్త కార్యదర్శి వాసంశెట్టి బాల, వైసిపి నాయకులు మేడిశెట్టి ఇశ్రాయేలు మిథున్ రెడ్డిని కలిసి నియోజవర్గంలో అనేక సమస్యలు వివరించామని శనివారం విలేకరులకు తెలిపారు. సమస్యలన్నీ విన్న మిథున్ రెడ్డి సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.

బిసి సంఘాలతో మంత్రి వేణు సమావేశం

ప్రజాశక్తి-రామచంద్రపురం

నియోజక వర్గంలోని బిసి సంఘాల నాయకులతో మంత్రి వేణు సమావేశమయ్యారు. 2024 లో సీటు తప్పకుండా తనకే వస్తుందని కుల సంఘాల పెద్దలు తనకు మద్దతు తెలపాలని కోరారు. ప్రతి రోజూ మండలానికి ఐదారు గ్రామాల నాయకులతో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరిస్తానని ఎన్నికల్లో సీటు తనకే వస్తుందని అన్నారు. గ్రామాల పెద్దలు సీటు ఎవరు తెచ్చుకుంటే వారికే సపోర్ట్ చేస్తామన్నారు. సీటు విషయంలో సందేహమే లేదని ఆయన సంఘాల పెద్దలకు తెలియజేశారు.ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో కులసంఘాల సమావేశాలు ప్రాధాన్యత ను సంతరించుకున్నాయి.

నేరాలు ఘోరాలు

నాటు తుపాకీ కలిగిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-కడియం

మండలంలోని జేగురుపాడులో నాటు తుపాకీ, మందు గుండు కలిగిన వ్యక్తిని కడియం పోలీసులు అరెస్ట్ చేశారు.కాజులూరు మండలం కుయ్యేరుకు చెందిన మానుపూడి దుర్గారావు వేమగిరిలో నివాసం ఉంటున్నాడు. అతడి వద్ద దేశీయంగా తయారు చేసిన సింగిల్ బోర్ గన్, దానిలో ఉపయోగించే మందు గుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రెండు ఘటనల్లో ఇద్దరు ఆత్మహత్య

ప్రజాశక్తి – జగ్గంపేట రూరల్

మండలంలోని రెండు ఘటనల్లో గడ్డి మందు తాగి ఇరువురు మతి చెందినట్లు ఎఎస్ఐ సుబ్బారావు తెలిపారు. కాట్రావులపల్లికి చెందిన రాయుడు సత్యనారాయణ (67) కాళ్ళ నొప్పులు తాళలేక మద్యంతో పాటు గడ్డి మందు తాగడంతో బంధువులు కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చేర్చగా శనివారం మరణించినట్లు తెలిపారు. మల్లిశాల గ్రామానికి చెందిన బొజ్జాని లీలావతి భర్తతో గొడవ పడి గడ్డి మందు తాగారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం మృతి చెందినట్లు ఎఎస్ఐ సుబ్బారావు తెలిపారు.

కట్నం కేసులో ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి –తాళ్లరేవు

ఇటీవల గాడిమొగ పంచాయతీ పెద వలసలలో వివాహిత మహాలక్ష్మి మరణించిన కేసులో ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. రామన్నపాలెంకు చెందిన పంతాడి నూకరాజు, పంతాడి చిన్న నూకరాజు, పంతాడి ధనలక్ష్మి, పంతాడి వెంకటేశ్వరులు, కాకినాడ జగన్నాథపురానికి చెందిన ఓలేటి నర్సమ్మలను అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు కోరంగి ఎస్ఐ పి.శ్రీనివాస్ కుమార్ తెలిపారు.

ప్రేమ పేరుతో మోసం

ప్రజాశక్తి-కడియం

ప్రేమించానని వెంటపడి, యువతిని మోసం చేసిన యువకుడి మీద కడియం పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. జేగురుపాడు గ్రామానికి చెందిన ఒక యువకుడు అదే గ్రామానికి చెందిన ఒక యువతిని ప్రేమించానంటూ, ఆమె వెంటపడి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికాడు. మూడు నెలలుగా ఆమెను శారీరకంగా లొంగదీసుకున్నాడు. తీరా పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చేసరికి ముఖం చాటేయడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.

కాలువలో యువకుడు గల్లంతు

ప్రజాశక్తి – సీతానగరం

శనివారం మిర్తిపాడు గ్రామానికి చెందిన వ్యక్తి తొర్రిగడ్డ కాలువలో గల్లంతయ్యాడు. పితల శ్రీను కాలువ వద్ద చేపల కోసం వెళ్లి మిర్తిపాడు నుండి బొబ్బిల్లంక వెళ్లే తొర్రిగడ్డ కాలువ వంతెన పైనుంచి ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయాడు. కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

బండారులంక గ్రామం బ్యాంకు కాలనీకి చెందిన పడవల దేవి శుక్రవారం నుంచి కనిపించడం లేదని ఆమె భర్త వీర సుబ్బారావు తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఆమె ఆచూకీ ఎవరికైనా తెలిస్తే 9440796562 నెంబరుకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ పరదేశి చెప్పారు.

ఆదిత్య విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రజలు, ముఖ్యంగా విద్యార్థి యువత మారుతున్న వాతావరణం, ఎలక్ట్రికల్ డివైసెస్ వాడటం కారణంగా తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన కంటి సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు. ఈ వైద్య శిబిరాన్ని శ్రీ కిరణ్ ప్రోగ్రామ్ మేనేజర్స్ కార్తీక్, రఘురాం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్స్ శేష, విజయ, శంకర్ పాల్గొన్నారు.

పథకాలు అందరికీ అందాలి

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందివ్వడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు అన్నారు. శనివారం కొత్తపల్లిలో రెండో రోజు గడపగడప కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తుల వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. పలువురు ఎంఎల్ఎకు గ్రామంలో సమస్యలు వివరించారు. అనంతరం స్థానిక నాయకులు గ్రామస్తులు ఎంఎల్ఎను పుష్పమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గవర రాజేశ్వరి నాగేశ్వరరావు, పాలని దొరబాబు, వైస్ సర్పంచ్ పొన్నగంటి రామకష్ణ, సానా నాగు, సత్తిరాజు ఆనాల సుదర్శన్ తదిత నాయకులు పాల్గొన్నారు. పిఠాపురం ఎంఎల్ఎ దొరబాబు తీరుపై కొత్తపల్లి వైస్ ఎంపిపి మాదిరెడ్డి దొరబాబు అసంపూర్తిగా ఉన్నారు. దీంతో రెండో రోజు నిర్వహించిన గడపగడప కార్యక్రమానికి ఆయన గైరాజరయ్యారు.

ప్రగతిలో గ్రీన్ బిల్డింగ్స్పై సదస్సు

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం గ్రీన్ బిల్డింగ్స్ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాదం సుందరరావు, ఎస్.దుర్గాప్రసాద్ పాల్గొన్నారుని కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కృష్ణారావు మాట్లాడుతూ, సివిల్ ఇంజనీరింగ్ చదివే విద్యార్థినీ, విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు %ూజజజు% యొక్క విధి విధానాలను వివరిస్తూ, గ్రీన్ బిల్డింగ్స్ గురించి తెలిపారు. దీనిలో భాగంగా వేస్ట్ మేనేజ్మెంట్, ఎనర్జీ ఆప్టిమైజేషన్, సాలిడ్ వేస్టు మేనేజ్మెంట్ ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కె.సరోజారాణి, ఎం.వి.హరనాథ బాబు, ఎం.సతీష్, డైరక్టర్ ఎస్.శంభు ప్రసాద్ పాల్గొన్నారు.

యానాం వార్తలు

ప్రధాన ఎన్నికల అధికారిగా జవహర్

ప్రజాశక్తి – యానాం

పుదుచ్చేరి ప్రధాన ఎన్నికల అధికారిగా పి.జవహర్ను నియమిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. ఇంతవరకు కలెక్టర్ ఈ వల్లవన్ ప్రధాన ఎన్నికల అధికారిగా బాధ్యతలు నిర్వహించారు.



కనకాల పేట వద్ద కూలిన రక్షణ గోడ

నదిలో కలిసిపోతున్న లంక భూములు

ప్రజాశక్తి – యానాం

కనకాలపేట గ్రామాన్ని ఆనుకుని ఉన్న లంక భూములు గోదావరి నదీ గర్భంలో కలిసిపోతున్నాయని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గతేడాది వచ్చిన వరదలతో ఏటిగట్టుకు ఆనుకుని ఉన్న రివిట్మెంట్ 20 మీటర్ల మేర గోదావరి వరద తాకిడికి కోతకు గురైంది. ఎన్నోసార్లు ఈ సమస్యపై అధికారులకు విన్నవించినప్పటికీ వారు నిర్లక్ష్యం వహించడంతో ఈ సంవత్సరం జూలై లో వచ్చిన వరదకు 40 మీటర్లకు చేరుకుందని వారు వాపోయారు. గౌతమీ గోదావరి వరద ఉధతి పెరగడంతో లంకలు కోతలకు గురవుతున్నాయని, కొబ్బరి చెట్లు సైతం గోదావరి నదిలో కలిసిపోతున్నాయని అంటున్నారు.

ఇండోర్ స్టేడియం మరమ్మతు పనుల పరిశీలన

ప్రజాశక్తి – యానాం

స్థానిక వైయస్సార్ ఇండోర్ స్టేడియంలో ఇటీవల పైకప్పు, జిమ్ రూమ్, ఫ్లోరింగ్ తదితర మరమ్మతు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి పిడబ్ల్యుడి ఇఇ వీర సెల్వంతో కలిసి శనివారం పరిశీలించారు. నాణ్యమైన మెటీరియల్స్ ఉపయోగించాలని కాంట్రాక్టర్కు సూచించారు. ఈ కార్యక్రమంలో జెఇలు పిల్లి భాస్కర్, యాళ్ల వీరాస్వామి, ఇండోర్ స్టేడియం ఇన్ఛార్జి నక్కల సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

వేడెక్కిన రాజకీయం..

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో రాజకీయ పరిణామాలు రోజురోజుకీ వేడెక్కుతున్నాయి. అధికార పార్టీలో ముఖ్యనాయకుల మధ్య సమన్వయ లోపం గురించి తెలిసిందే. ప్రతి నియోజకవర్గంలోనూ పరిపాటిగా మారాయి. ప్రధానంగా కోనసీమలో ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, మంత్రి వేణు వర్గాల మధ్య ఉన్న విభేదాలు ఒక్కసారిగా బహిర్గతం కావటం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రాష్ట్ర నాయకత్వం చొరవ తీసుకుని సర్ది చెప్పినట్లు తెలుస్తోంది. తాజా రాజానగరం ఎంఎల్ఎ సోదరుడు జక్కంపూడి గణేష్ అదే పార్టీకి చెందిన యువజన నాయకుడిని దుర్భాషలాడినట్లు వస్తున్న వార్తలు రాజమహేంద్రవరంలో చర్చనీయాంశమయ్యాయి. తాజా పరిణామాలు జిల్లాలో మరో సారి కలకలం రేపుతున్నాయి. మరో వైపు పుంగనూరులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనపై రాళ్లు రువ్వటం జిల్లా రాజకీయాల్లోనూ చర్చనీయాంశంగ మారింది. అధికార పార్టీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందంటూ టిడిపి శ్రేణులు ఆందోళన బాట పట్టాయి. మరో ఏడాదిలో సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో రాజకీయ పరిణామాలు రోజు రోజుకీ మారుతున్నాయి. ఆశావహులు పార్టీ పెద్దల ఆశీస్సుల కోసం క్యూ కడుతున్నారు. సిట్టింగ్లలోనూ టికెట్ భయం వెంటాడుతోంది. ఈ నేపథ్యంలోనే ఎక్కడికక్కడ తమ ముఖ్యనాయకులు తమ ప్రాభవాన్ని చాటుకునేందుకు నాయకులు పోటీపడుతున్నారు.

గోదారి గలగలలు

తగ్గిన వరద... మిగిలిన బురద

కంటిమీద కునుకు లేకుండా 10 రోజుల పాటు కొనసాగిన గోదావరి వరద ఎట్టకేలకు ఈ వారం శాంతించింది. ఎగువ రాష్ట్రాలలో కురిసిన వర్షాలతో పాటు జిల్లాలోనూ కురిసిన వర్షాలు తోడవటంతో ప్రవాహం మరింత పెరిగింది. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి గరిష్టంగా 15 లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడుదల చేశారు. దీంతో కోనసీమలోని 9 మండలాల్లో వరద ప్రభావం చూపించింది. 30 గ్రామాలు పూర్తిగా జలదిగ్బంధం అయ్యాయి. ఫలితంగా ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. ప్రవాహం వేగం ఉన్నప్పటికీ నిత్యావసరాల కోసం పడవలపై ప్రయాణం చేశారు. వరద బాధితులకు ప్రభుత్వం సాయం అందించడంలో వెనుకబడింది. తాగునీరు సైతం అందుబాటులో లేక ఇబ్బందులు పడ్డామని కొంతమది ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెలలో మరో సారి వరద రానుందనే హెచ్చరికలు మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. గోదావరి వరదల నుంచి కొంత ఊరట కల్పించందుకు లంక గ్రామాలను కలుపుతూ వంతెనలు నిర్మిస్తామంటూ పాలకులు చేసిన వాగ్దానాలు నీటిమీద రాతలుగా మిగిలాయి. అదే విధంగా గోదావరి గట్ల పటిష్టత ప్రశ్నార్థకంగ మారింది. ఇప్పటికైనా పాలనా యంత్రాంగం దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. తాజా వరదల నేపథ్యంలో పంట నష్ట జరిగింది. ఉద్యానపంటలుపూర్తిగా దెబ్బతిన్నాయి. అధికారులు త్వరిత గతిన చర్యలు చేపట్టి ప్రభుత్వం నుంచి సాయం అందించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కొండ దిగనంటున్న కూరగాయలు

కూరగాయల ధరలు కొండదిగనంటున్నాయి. టమోటా ధరలు గరిష్టంగా కేజీ రూ.140 చొప్పున, కిలో మిర్చి రూ.80 చొప్పున విక్రయాలు జరుగుతున్నాయి. రైతు బజార్లో సబ్సిడీ టమోటా కోసం కొనుగోలు దారులు గంటల తరబడి బారులు తీరాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దాదాపుగా నెల రోజులుగా ధరలు కొండదిగనంటున్నాయి. మరో వైపు బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. సన్నరకం బియ్యం మార్కెట్లో కొనుగోలు చేయాలంటే రూ.60 పైమాటే. ఇప్పటికైనా పాలకులు చొరవతో ధరలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మణిపూర్ అమానుషాలపై నిరసనలు

మణిపూర్లో జరిగిన అమానుష ఘటనలపై ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు, క్రైస్తవ సంఘాలు చేపట్టిన ఆందోళనలు ఈ వారంలో మిన్నంటాయి. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గ వైఖరిని ముక్త కంఠంతో ఖండిస్తున్నారు. మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ఐద్వా సంఘం ఆధ్వర్యాన చేపట్టిన ర్యాలీకి జిల్లాలో విద్యార్థులు, ప్రజాస్వామ్య వాదులు బ్రహ్మరథం పట్టారు. మణిపూర్ ఘటనలు కలవరానికి గురి చేశాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

రోడ్డు విస్తరణకు సహకరించాలి

ప్రజాశక్తి – కాకినాడ కార్పొరేషన్

జగన్నాథపురం కోకిల రెస్టారెంట్ నుంచి హీరో హోండా షోరూం వరకు రోడ్డు విస్తరణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి కోరారు. శనివారం జగన్నాథపురం వాసవి కళ్యాణ మండపం రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోతున్న యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జగన్నాథపురం వరకు రోడ్డు విస్తరణ చేపట్టినట్లు చెప్పారు. ఆనందభారతి నుంచి వైఎస్ఆర్ బ్రిడ్జి వరకు రోడ్డు విస్తరణ చేపట్టమన్నారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్య పరిష్కారంతోపాటు ఆస్తి విలువలు పెరిగాయని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు చోడిపల్లి ప్రసాద్, నంద, దుర్గాప్రసాద్, అదరపు కమిషనర్ నాగ నరసింహారావు, సిటీ ప్లానర్ హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.

9 నుంచి 'నా భూమి నా దేశం'

ప్రజాశక్తి-గండేపల్లి

స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద శనివారం ఎంపిడిఒ బిఎస్కె.రామన్ ఆధ్వర్యంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 9 వ తేదీ నుంచి ప్రారంభంకానున్న నా భూమి– నా దేశం కార్యక్రమంపై పంచాయతీ మండల పరషత్ అభివద్ధి అధికారి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొక్కలు నాటడం, వసుధకు వందనం, స్వాతంత్ర్య సమరయోధులు మరియు వీరుల కుటుంబీకులను సత్కరించడం వంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

చంద్రబాబుపై వైసిపి దాడి అమానుషం

ప్రజాశక్తి – కాకినాడ కార్పొరేషన్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుపై పుంగనూరులో వైసిపి రౌడి మూకల దాడి అమానుషమని మాజీ శాసనసభ్యులు వనమాటి కొండబాబు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డుకోవడానికి మంత్రి పెద్దిరెడ్డి చేసిన దాడిని ఖండిస్తూ దుమ్ములపేట ప్రధాన రహదారిపై పార్టీ శ్రేణులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాయలసీమ ప్రాంతాన్ని తన సొంత జాగీరులా భావిస్తూ పాలన సాగిస్తున్నారని, రాష్ట్రంలో ఉన్న ఇసుక, మట్టిని పెద్దిరెడ్డి మైనింగ్ మాఫియాతో రూ.వేల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారన్నారు. పోలీసుల సమక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తలపై వైసిపి దాడి చేయడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సునీత, చిక్కాల సత్యవతి, మీసాలు సునీత, మూగు చిన్ని, అంబటి చిన్న, తుమ్మల రమేష్, కోపనాతి నాగ కుమారి, నూరుకుర్తి లోవలక్ష్మి, పిర్ల లక్ష్మి ప్రసన్న, వడిసెల దాలమ్మ, కడలి వరలక్ష్మి, వీరంరెడ్డి వెంకట లక్ష్మి, వల్లపు సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ పార్టీకి పతనం మొదలైంది

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

రాష్ట్రంలో వైయస్సార్ పార్టీకి పతనం మొదలైందని పిఠాపురం మాజీ ఎంఎలఎ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్విఎస్ఎన్.వర్మ అన్నారు. మూలపేటలో గ్రామ కమిటీ నాయకులు కంబాలి రమణ ఆధ్వర్యంలో వైసిపి నుంచి సుమారుగా 80 మంది మాజీ ఎంఎల్ఎ ఎస్విఎస్ఎన్ వర్మ ఆధ్వర్యాన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మత్స్యకారు కుటుంబాలను ఆదుకోవడంలో విఫలం అయ్యిందన్నారు. కాలుష్య పరిశ్రమకు అనుమతులు ఇచ్చి వారికి జీవనాధారం లేకుండా చేసిందని తెలిపారు. మూలపేటలో టిడిపి హయాంలో 90 శాతం వరకూ రోడ్లు వేసి అభివద్ధి చేసామని, ఇక్కడ మత్స్యకారులకు ఉపయోగ పడేలా మల్టీపర్పస్ హాల్ కేటాయిస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చాక సచివాలయ కార్యాలయంగా మార్చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి సత్యానంద రెడ్డి, మేరుగు సూరిబాబు, కంబాల రమణ, ఉప్మాక, మరియు మత్స్యకార నాయకులూ కొర్ని రమణ, సురాడ శ్రీను, మేరుగు భూషణం, చోడిపల్లి ప్రసాద్, వోసిపల్లి అప్పన్న, బొందు జగన్నాథం, సీకోటి నానాజీ, త్రిమూర్తులు, మరియు బత్తుల చైతన్య రాజేష్ పాల్గొన్నారు.

మురారిలో గడప గడపకూ..

ప్రజాశక్తి-గండేపల్లి

మురారి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉప సర్పంచ్, యువ నాయకులు జాస్తి వసంత్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు హాజరయ్యారు. ఇంటింటికీ తిరిగి ప్రజలకు పథకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్ఎ చంటిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు కచ్చితంగా చేరినందునే ఇంత ధైర్యంగా ప్రతి గ్రామంలో తిరుగుతున్నామన్నారు. గ్రామంలో వైసిపి పరిపాలన పట్ల పూర్తిస్థాయి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇంతగా లబ్ధి చేకూర్చిన పార్టీ పనితీరు పట్ల ప్రజలు సంతప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొరబాబు, జెడ్పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు, వైస్ ఎంపిపి కుంచే రాజా, ఎఎంసి చైర్మన్ జనపరెడ్డి బాబు, ఎంపిడిఒ వెంకటరామన్, తహశీల్దారు కెవిఎస్.సత్యనారాయణ, కార్యదర్శి పి.శిరీష పాల్గొన్నారు.

మహిళా సంక్షేమం టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

మహిళా సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ – మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని వలసపాకల గ్రామంలో ఆమె పర్యటించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టో గురినంచారు. వివరించారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎఎంసి చైర్మన్ కర్రి వెంకట్రాజు, టిడిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి మట్టా ప్రకాష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు బుంగా సింహాద్రి నాయకులు తాతపూడి రామకృష్ణ, కొల్లుబోయిన సూరిబాబు, కొల్లుబోయిన అచ్యుత్, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కేశబోయిన ఏడుకొండలు, పాలిక ఉషారాణి, పలివెల త్రిమూర్తులు గాయత్రి, పిల్లి అప్పారావు, పిల్లి రామకష్ణ, బొజ్జ భవాని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

సిఎం పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

ప్రజాశక్తి – కాకినాడ కార్పొరేషన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి త్వరలో సామర్లకోట రానున్న నేపథ్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ మహేష్కుమార్ రావిరాల ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. సీఎం పర్యటనలో భాగంగా కాకినాడ నగరపాలక సంస్థ తరుపున పైలాన్ ఏర్పాటుతోపాటు మరికొన్ని సౌకర్యాల కల్పన బాధ్యతను నగరపాలక సంస్థ పర్యవేక్షిస్తోంది. ఇందులో భాగంగా డాక్టర్ మహేష్కుమార్ రావిరాల అధికారులతో కలిసి పైలాన్ ఏర్పాటు పనులను పరిశీలించారు. అందుకు అవసరమైన అంచనాలను సిద్ధం చేయాలని ఆయన సూచించారు. పనులను వేగవంతం చేయాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట నగరపాలక సంస్థ ఎస్ఇ పి.సత్యకుమారి, ఇఇ పి.వెంకట్రావు, ఎఇ వై.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్

ఎపిలో మహిళా జీవనోపాధి భేష్

ప్రజాశక్తి – తాళ్లరేవు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్న మహిళా జీవనోపాధిపై హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర బందం శనివారం తాళ్లరేవులో పర్యటించారు. మండలంలో స్వయం సహాయ సంఘాలు నిర్మాణం, బలోపేతం, మహిళా సభ్యుల జీవనోపాధి, అభివద్ధిని వారు అధ్యయనం చేశారు. ఈ మేరకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ జీవనోపాదుల మిషన్ సిఇఒ అనిల్ శర్మ, మిషన్ ఎగ్జిక్యూటివ్ రిషి మాల్టా , ప్రాజెక్ట్ మేనేజర్ రజత్ శర్మ బృందం గోదావరి మహా సమాఖ్య మహిళా సభ్యులతో చర్చించారు. వారి జీవన ప్రమాణ స్థాయి ఏ విధంగా అభివృద్ధి చెందింది అనే విషయాలను సమాఖ్య సభ్యులు బృందానికి వివరించారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో పర్యటించారు. తాళ్లరేవు ఎంపిఎం అర్.సన్యాసిరావు, సిసి రఘురాం, వెంక టేశ్వర్లు, మహాలక్ష్మి, నూకరత్నం, సునీత, మహేష్, కె.నరేష్ పాల్గొన్నారు.

కాలువలో గుర్రపు డెక్క తొలగించాలి

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

నాగులపల్లి మూలపల్లి కాలువలో గుర్రపు డెక్క తొలగించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సిపిఎం శాఖ కార్యదర్శి కె.నాగేశ్వరరావు కోరారు. శనివారం నాగులపల్లిలో కెవివి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రేషన్ ద్వారా కందిపప్పు ఇతర నిత్యావసర వస్తువులు ప్రజలకు అందేలా చూడాలని అధికారులు కోరారు. మండలంలో ఉన్న కాలవల్లో గుర్రపు డెక్క పెరిగి సాగు చేసేందుకు నీరు సక్రమంగా రావడం లేదని దీనిపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రాల అప్పారెడ్డి, జివి.సుబ్బిరెడ్డి, జి.సునీత, సిహెచ్.నారాయణరెడ్డి, జివి.లక్ష్మి పాల్గొన్నారు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-పెదపూడి

విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. గొల్లలమామిడాడ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 1982-1983 సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించినట్లు రెమ్మలపూడి రామకష్ణ చౌదరి తెలిపారు. సుమారు 40 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి యోగక్షేమాలు తెలుసుకుంటూ గడిపారు.

వీరాంజనేయులుకు డాక్టరేట్

ప్రజాశక్తి గండేపల్లి

ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్ సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఐత వీరాంజనేయులు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. వీరాంజనేయులు సమర్పించిన ఎ జెడ్ 31/ ఎస్.ఐ.సి/ గ్రాఫిటీ రీన్ఫోర్స్డ్ మెటల్ మ్యాట్రిక్స్ హైబ్రిడ్ మిశ్రమాలపై ఫాబ్రికేషన్, క్యారెక్టరైజేషన్ మరియు ట్రైబోలాజికల్ అధ్యయనాలు థీసీస్పై ఈ డాక్టరేట్ అందుకున్నట్లు తెలిపారు. ఆయనను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషా రెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి అభినందించారు.